సంపుటి : 1

సంచిక : 1

# సాహితీ స్రవంతి

సాహిత్య పత్రిక

ఏప్రిల్-జూన్, 2009

వెల : రూ. 20



# సి.పి. బ్రౌన్ అకాడమీ పరిచయం

కాలగతిలో అనేక కారణాల వల్ల దేశభాషలు నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురవుతున్న తరుణంలో తెలుగు భాష, సంస్కృతి వికాసాల్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో హైదరాబాద్‌కు చెందిన ఆల్ఫా ఫౌండేషన్ అనే రిజిస్టర్డ్ ఛారిటబుల్ సంస్థ సి.పి. బ్రౌన్ అకాడమీని 2007లో స్థాపించింది.

ఈ ఆల్ఫా ఫౌండేషన్ సంస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ ఫైనాన్షియల్ ఎనలిస్ట్స్ ఆఫ్ ఇండియా (ఇక్ఫాయ్) అనే విద్యా సంస్థ ద్వారా ఏర్పరచబడిన సేవాసంస్థ. ఆల్ఫా ఫౌండేషన్ ఒక స్వచ్ఛంద సేవాసంస్థగా అనేక సాంఘిక సేవాకార్యక్రమాలు నడుపుతున్నది. ముఖ్యంగా మురికివాడలలో నివసించే నిరుపేద బాల, బాలికలకు భోజన వసతులతో, ఉత్తమ ప్రమాణాలతో ఉచిత విద్యాసౌకర్యం కల్పించే పలు విద్యాలయాలు దేశంలో వివిధ ప్రాంతాల్లో నడుపుతున్నది.

### *అకాడమీ ముఖ్య ఉద్దేశ్యాలు :*

- తెలుగు వారి పిల్లలకు తమ భాషా, సాహిత్య, సాంస్కృతిక వారసత్వ వైభవాన్ని తెలియజెప్పి, వారు తెలుగు భాషాజ్ఞానం పెంచుకొనేందుకు సులభమయిన సరళమయిన బోధనాప్రణాళికలు ఏర్పరచడం.
- తెలుగులో మంచి సాహిత్యాన్ని అందించగల రచయితలను ప్రోత్సహించటం.
- తెలుగు భాషలో ఉన్న పుస్తకాలను, పత్రికలనూ, పరిశోధన గ్రంథాలనూ సేకరించి 'డిజిటైజ్' చేయటం, ఒక బృహద్గ్రంథాలయం ఏర్పరచి, తెలుగు వారందరికీ అందుబాటులోకి తేవటం.

### *సలహా మండలి :*

సి.పి. బ్రౌన్ అకాడమీ ఆల్ఫా ఫౌండేషన్ సారథ్యంలో నడపబడుతున్నది. అకాడమీ ఆశయసాధనలో సహకరించేందుకు, ప్రముఖ సాహితీవేత్తలు సభ్యులుగా ఒక సలహామండలి ఏర్పడింది.

C.P. Brown ACADEMY

105, నిర్మల్ టవర్స్, మెగాసిటీ నెం. 200, ద్వారకాపురి కాలనీ,
పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082. ఫోన్ : 040-23423188
**email :** info@cpbrownacademy.org **website :**www. cpbrownacademy.org

# సాహితీ స్రవంతి

సాహిత్య పత్రిక

సంపుటి : 1 సంచిక : 1

ఏప్రిల్ - జూన్, 2009

గౌరవసంపాదకులు

డా॥ ఎ. మంజులత



## సలహా మండలి

ఆచార్య చేకూరి రామారావు

ఆచార్య కోవెల సంపత్కుమారాచార్య

డా॥ అక్కిరాజు రమాపతిరావు

ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి

శ్రీమతి అబ్బూరి ఛాయాదేవి

ఆచార్య జొన్నలగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

శ్రీ మల్లాది హనుమంతరావు



## చందా వివరాలు

- విడి ప్రతి : రూ. 20
- సంవత్సర చందా: రూ. 80

Edited, printed and published by E N Murthy on behalf of The Alpha Foundation, C.P. Brown Academy, 105, Nirmal Towers, Megacity No. 200, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad-500 082, India. Printed at ICIT Software Centre Private Ltd. 1, Technocrat Industrial Estate, Balanagar Cross Roads, Hyderabad-500 037, India.


# సంపాదకీయం

***"తెలుగువారు నాగరకతలో ఐరోపాలోని విదేశవాసులకూ వివిధంగానూ తీసిపోరు; వారి భాష కొంతవరకు ఇటాలియన్ భాషలాగా వినబడుతుంది"***

ఈ మాటలు సి.పి. బ్రౌన్ 1857 నాటి తన 'ఎ గ్రామర్ ఆఫ్ తెలుగు లాంగ్వేజ్'లో పేర్కొన్నవి. మరుగునపడి ఉన్న తెలుగుసాహిత్యాన్ని పునరుద్ధరించి, తెలుగు భాషను ఆధునికావసరాలకు తీర్చిదిద్ది తెలుగువారికి తమ వారసత్వాన్ని అందజేసినవాడు సి.పి. బ్రౌన్ మహాశయుడు. ఆయన నిరుపమానసేవలకు తెలుగుజాతి ఋణపడేఉంది. నేటి యువతరం, బాలతరం వివిధకారణాలవల్ల తెలుగుభాషాసాహిత్యాలకు దూరమవుతున్న సందర్భమిది. అందుకే Icfai వారు 'అల్ఫా ఫౌండేషన్' అనే తమ సేవాసంస్థ ద్వారా సి.పి. బ్రౌన్ అకాడమీ' అనే తెలుగు భాషాసాహిత్య సంస్థను స్థాపించారు.

ఈనాటి ప్రపంచీకరణనేపథ్యంలో ఒకానొకప్రాంతీయభాషగానే మిగిలిఉన్న తెలుగు, దాన్ని ఆధారం చేసుకున్న సాహిత్య, సాంస్కృతిక వారసత్వం ఈ ఉప్పెనలో మునిగిపోవాలా, లేక దీనినొక సవాలుగా స్వీకరించి ప్రపంచస్థాయికి ఎదిగేట్లు ప్రయత్నించాలా? అనేది ఇప్పుడు మనం తీసుకోవలసిన నిర్ణయం. అందుకే నేటి పరిస్థితులకు సన్నద్ధమయ్యే ఎన్నిరకాల చదువులు చదివినా, దేశవిదేశాలలోని ప్రతితెలుగుబిడ్డా తెలుగుకూడా తప్పక నేర్చితీరాలనే సంకల్పం ఒక్క ప్రభుత్వమే కాదు, రాష్ట్రేతర, విదేశాంధ్రులతోపాటు ఇక్కడి తెలుగువారూ వహించాలి. దానికి పాఠశాల, కళాశాలల్లో తెలుగును ఒక విషయంగా నేర్చుకోవడం మాత్రమే కాదు; స్వచ్ఛందంగానూ, కుటుంబస్థాయిలోనూ, చిన్నసమూహాలస్థాయిలోనూ తెలుగు నేర్చుకోవడం, బోధించడం ఆవశ్యకం. అందుకనువైన బోధన, అధ్యయనసామగ్రి అందుబాటులోఉండటం, ఉంచడం ప్రధానావసరం. అందుకే తెలుగువారి పిల్లలకు భాషాసాహిత్యసాంస్కృతికవారసత్వం తెలియజెబుతూ తెలుగుభాషాజ్ఞానం పెంచుకొనేందుకు సులభమైన బోధనప్రణాళికలు ఏర్పరచడం సి.పి. బ్రౌన్అకాడమీ తన ప్రథమ కర్తవ్యంగా భావించింది. సి.పి.బ్రౌన్ అకాడమీ వీటిని పుస్తకాలు, సిడీలుగా విడుదలచేయడమేగాక ఉపయోగించుకునేవారందరికీ తన వెబ్‌సైట్‌లో ఉచితంగా అందుబాటులో ఉంచింది. నవలలు, కథల పోటీలు కూడా గతసంవత్సరంనుంచి ఈ సంస్థ ఇతరపత్రికల సంయుక్త ఆధ్వర్యంలో నడుపుతున్న విషయం తెలుగు భాషాభిమానులకు తెలిసినదే.

తెలుగుభాషాసాహిత్య విషయాల్లో జీవితమంతా విశిష్టసేవలందించిన ప్రముఖులకు జ్ఞానపీఠ్ పురస్కార పద్ధతిలో **'తెలుగుభారతి'** పురస్కారం అందజేయడం ఈ అకాడమీ గతసంవత్సరం నుంచి ప్రారంభించింది. వీటితోపాటు మరికొన్ని పరిశోధన, ప్రచురణ కార్యక్రమాలు ఈ సంస్థ చేపట్టింది. బాలసాహిత్యానికి ప్రోత్సాహకంగా ఒక బాలలపత్రికను త్వరలో వెలువరించబోతున్నది. ఈ అకాడమీ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ఇవి కొన్ని మాత్రమే.

ఈ అకాడమీ లక్ష్యాలలో మరొకటి సరళమైనభాషలో, మంచిప్రమాణాలతో ఒక సాహిత్యపత్రికను వెలువరించడం. అందుకనుగుణంగా వెలువరిస్తున్నదే ఈ 'సాహితీస్రవంతి' పత్రిక. ఉగాది సందర్భంగా వెలువడిన ఈ ప్రారంభ సంచిక ద్వారా భాషాసాహితీప్రియులందరికీ సి.పి. బ్రౌన్ అకాడమీ ఆహ్వానం పలుకుతున్నది.

ఆధునికసాహిత్యంలో వచనకవిత్వంతోపాటు అత్యధికప్రాచుర్యం పొందినది కథానిక ప్రక్రియ. కొందరు విమర్శకులన్నట్లు ఆధునిక కథానికాలక్షణాలన్నీ ఉండి, కథానికకు నమూనాగా చెప్పదగినది గురజాడ 'దిద్దుబాటు'. అందుకే ఈసంవత్సరం కథానికకు శతజయంతి సంవత్సరమని కూడా అంటున్నాం. కనుక, ఈ ప్రారంభసంచికలో కథానిక ప్రక్రియకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. కథానిక స్వరూప స్వభావాల గురించి కొందరు ప్రముఖులు చర్చించారు. ఏది మొదటి కథానిక అనే విషయం మరికొందరు చర్చించారు. 1902లో ప్రచురితమైన భండారు అచ్చమాంబగారి 'ధనత్రయోదశి' మొదటి కథానికగా స్త్రీవాదులు గతంలోనే 'సగర్వంగా' ప్రకటించారు. మన సాహిత్యంలో తొలి దళితగీతం ఇప్పటికి సరిగ్గా వందేళ్ళక్రితం ప్రచురితమైంది. ఈ దళిత కవితాశతజయంతి సందర్భంగా ఆ గీతాన్ని వ్యాఖ్యసహితంగా ప్రచురించాం. అలనాటి సాహిత్యం, సాహిత్యవిమర్శ కూడా ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకోవడం, ముఖ్యంగా ఈతరం పాఠకులకు పరిచయం చేయడం సముచితమని భావించి కొన్నింటిని ఈ సంచికలో చేర్చాం. ఈ ప్రారంభ సంచికలో ప్రాచీన సాహిత్య చర్చగా తెలుగుసాహిత్యానికి తొలిరచన అయిన నన్నయ భారతావతారికపై ఇద్దరు ప్రముఖ సాహితీవేత్తల ఆలోచనాసరళిని మీముందుంచాం. సాహితీప్రియులను, పరిశోధకులను ఈ రెండు రకాల దృక్కోణాలు ఆలోచింపజేస్తాయని ఆశిస్తున్నాం.

గత నవంబర్‌లో తెలుగుభాషకు కేంద్రప్రభుత్వం 'ప్రాచీనభాష' హోదా ప్రకటించింది. అసలు విశిష్టభాషలంటే ఏమిటి? ప్రమాణభాష స్వరూపం ఏమిటి? అనే వ్యాసాలను అందిస్తున్నాము.

సహృదయులైన పాఠకులు ఈ పత్రికను ఆదరిస్తారని, నిర్మాణాత్మకమైన సూచనలతో మేలుతరం చేస్తారని ఆశిస్తున్నాం.

గౌరవసంపాదకులు

C.P. Brown
ACADEMY

సాహితీ స్రవంతి

# విషయసూచిక................


- సంపాదకీయం 3
- శ్రీవాణీ గిరిజాః... - కోవెల సంపత్కుమారాచార్య 5
- నేనూ-ఆకాశం (కవిత) - సి. నారాయణరెడ్డి 7
- భాషలు : విశిష్టభాషలు - కె.కె. రంగనాథాచార్యులు 11
- ఆశావాది - ఉగాది (కవిత) - జె. బాపురెడ్డి 13
- కథ-కథానిక - కాళీపట్నం రామారావు 14
- మీపేరేమిటి ? (కథానిక)- గురజాడ అప్పారావు 16
- కథానిక - ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి 23
- పాతికసంవత్సరాల తెలుగుకవిత్వం - దేవులపల్లి కృష్ణశాస్త్రి 25
- కథ : సాహిత్యశాస్త్రం - పోరంకి దక్షిణామూర్తి 32
- అమెరికాలో తెలుగుకథ - మాచిరాజు సావిత్రి 34
- తొలి దళితగీతం - వ్యాఖ్య : కొలకలూరి ఇనాక్ 35
- తెలుగుకథ నేపథ్యభూమిక - అక్కిరాజు రమాపతిరావు 36
- అపూర్వోపన్యాసము - ఆచంట వేంకటసాంఖ్యాయనశర్మ 38
- కథానిక-శిల్పం - విహారి 41
- ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారితో ముఖాముఖి 44
- బంగారుమురుగు (కథానిక) - శ్రీరమణ 50
- నామవిజ్ఞానం-పరిచయం - యార్లగడ్డ బాలగంగాధరరావు 57
- బాలసాహిత్యంలో పరిణామాలు - అబ్బూరి ఛాయాదేవి 59
- ఆంధ్రమహాభారతరచనాప్రణాళిక - లకంసాని చక్రధరరావు 61
- సురవరం ప్రతాపరెడ్డికథలు-వస్తుశిల్పాలు - ముదిగంటి సుజాతారెడ్డి 68
- తెలుగు పలకడానికి ప్రమాణాలు - జొన్నలగడ్డ వేంకటేశ్వరశాస్త్రి 73
- భండారు అచ్చమాంబ : తొలితెలుగుకథారచయిత్రి-కొండవీటి సత్యవతి 76
- స్పందన : చిటిప్రోలు కృష్ణమూర్తి 77





'సాహితీ స్రవంతి'లో ప్రచురించిన రచనలు ఆయా రచయితల అభిప్రాయాలు మాత్రమే. సి.పి. బ్రౌన్ అకాడమీ వాటితో ఏకీభవించనవసరం లేదు.



**సాహితీ స్రవంతి**
సి.పి. బ్రౌన్ అకాడమీ, ది ఆల్ఫా ఫౌండేషన్,
105, నిర్మల్ టవర్స్, మెగాసిటీ-200, ద్వారకాపురి కాలనీ,
పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082. (ఇండియా)